సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి కోమటిరెడ్డిపై చర్యలు తీసుకోవాలని బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్, బీఆర్‌ఎస్ గ్రేటర్ హైదరాబాద్ ఇన్‌చార్జి దాసోజు, బీసీ కమిషన్ మాజీ సభ్యుడు కిశోర్‌గౌడ్ తదితరులు

వీధిరౌడీల్లా మాట్లాడితే తాటతీస్తం

- పాచికల్లు తాగినోళ్లలా ఏమిటా మాటలు?
- కేసీఆర్ వయసుకు కూడా గౌరవం ఇవ్వరా?
- రేవంత్‌పై సుమోటోగా కేసు పెట్టి జైల్లో వేయాలి
- బీఆర్‌ఎస్ నాయకుడు దాసోజు శ్రవణ్ ఆగ్రహం

హైదరాబాద్, నవంబర్ 9 (నమస్తే తెలంగాణ) : సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పాచికల్లు తాగినోళ్లలా మాట్లాడుతున్నారని, కేసీఆర్ వయసుకు కూడా గౌరవం ఇవ్వకుండా నోటికొచ్చినట్టు వీధిరౌడీల్లా తూలనాడితే తాటతీస్తామని బీఆర్‌ఎస్ హైదరాబాద్ ఇన్‌చార్జి డాక్టర్ దాసోజు శ్రవణ్ ఆగ్రహం వ్యక్తంచేశారు. ముక్కలుగా నరుకుతాం, బుల్డోజర్లతో తొక్కిస్తాం.. అని కాలకేయుడిలా మాట్లాడితే మర్యాద దక్కదని హితవుపలికారు. తెలంగాణ రాష్ర్టాన్ని సాధించి అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన కేసీఆర్‌పై ఇష్టమొచ్చినట్టు వ్యాఖ్యలు చేసిన రేవంత్‌రెడ్డిపై సుమోటోగా కేసు పెట్టి జైల్లో వేయాలని పోలీసులకు సూచించారు. తెలంగాణభవన్‌లో శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కేసీఆర్ 40 ఏండ్లకుపైగా ప్రజాజీవితంలో ఉన్నారని, పదవులను త్యాగం చేసి రాష్ర్టాన్ని సాధించారని, పదేండ్లు సీఎంగా, కేంద్ర క్యాబినెట్ మంత్రిగా పనిచేశారని గుర్తుచేశారు. తెలంగాణ అభివృద్ధి ప్రదాత కేసీఆర్‌పై సంగెంలో రేవంత్‌రెడ్డి, కోమటిరెడ్డి నోటికొచ్చినట్టు మాట్లాడిన తీరును ఖండిస్తున్నట్టు చెప్పారు. మూసీని అభివృద్ధిని కేటీఆర్, హరీశ్‌రావు ఎప్పుడైనా వద్దన్నారా? అని నిలదీశారు. డీపీఆర్ లేకుండా ఇండ్లు కూలుస్తున్నారని, మూసీ అభివృద్ధి పేరుతో జీవన విధ్వంసం చేస్తున్నారని, మూసీ ప్రాజెక్టును అదానీ, మెగా కృష్ణారెడ్డికి అప్పగించే కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు. 'పేదల ఇండ్లు కూల్చివేసి అడ్డగోలుగా వ్యవహరిస్తామంటే ఊరుకోబోం.. ప్రజలపక్షాన పోరాడుతామని చెప్పినం.. దానికి ముక్కలుగా నరుకుతం.. కుక్కచావు చస్తరు, ఇంత సైకో తరహాలో మాట్లాడుతారా? బుల్డోజర్లతో తొక్కిస్తామని ఎలా అంటారు? గంజాయి, డ్రగ్స్ తీసుకొని మాట్లాడుతున్నరా? మీరు రాష్ట్ర యువతకు ఏం సందేశం ఇస్తున్నారు? రేవంత్‌రెడ్డికి బుద్ధి, జ్ఞానం ఉన్నదా? రేవంత్‌రెడ్డిని మహిళలు దారుణంగా తిడున్నరు. ఆ తిట్లు వింటే ఆయన చెవుల నుంచి రక్తాలు కారుతయి. మూసీ అభివృద్ధిపై ప్రజలకు అవగాహన కల్పించాల్సింది పోయి కేసీఆర్‌ను తిట్టడానికే పాదయాత్ర చేపట్టినట్టు ఉన్నది' అని శ్రవణ్ ధ్వజమెత్తారు.

బుల్డోజర్లు ఎక్కించి చంపేందుకా సీఎం అయింది?

'తెలంగాణ మీ అయ్య జాగీరా? మూసీ బాధిత ప్రజలకు 2013 చట్టం ప్రకారం నష్టపరిహారం చెల్లించాలని అడిగితే బుల్డోజర్లు ఎక్కించి చంపుతానంటవా?.. బుల్డోజర్లు ఎక్కించి చంపడానికేనా నువ్వు ముఖ్యమంత్రి అయింది?' అని రేవంత్ నిలదీశారు. 'ఈ దేశంలో ఎవరు ఏది మాట్లాడినా చెలామణి అవుతున్నది.. ఇది మన దురదృష్టం. అదే లండన్‌లోనో, అమెరికాలోనో ఇలా మాట్లాడితే జైలు ఊచలు లెక్కించాల్సిందే' అని హెచ్చరించారు. 'కోమటిరెడ్డి.. ఫ్లోరైడ్ బాధితులను ఎప్పుడైనా పక్కన కూర్చోబెట్టుకొని మాట్లాడినవా? అని నిలదీశారు. అడ్డగోలుగా మాట్లాడిన రేవంత్, కోమటిరెడ్డి దిష్టిబొమ్మలను దహనం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

అవినీతిలో రేవంత్ బరితెగింపు

- నారాయణపేట-కొడంగల్ లిఫ్ట్ పనులు మేఘా, రాఘవ కన్‌స్ట్రక్షన్స్‌కే ఎందుకు?
- చెరిసగం పనులు అవినీతికి నిదర్శనం
- బ్లాక్‌లిస్ట్‌లో పెట్టాల్సిన కంపెనీకి పనులా?
- రేవంత్‌రెడ్డిపై కేటీఆర్ మండిపాటు

ఆరు గ్యారెంటీలు, 420 హామీల అమలు, రైతుభరోసా ఇచ్చేందుకు పైసలు లేవంటున్న రేవంత్‌రెడ్డి రూ. 4,350 కోట్లతో ఎవరి జేబులు నింపే ప్రయత్నం చేస్తున్నారో చెప్పాలి.. రేవంత్‌రెడ్డి చేతగాని పాలనలో ప్రజలు బాధపడుతుంటే, ఆయన మాత్రం ప్రజాధనాన్ని లూటీ చేసే పనిలో పడ్డరు. -కేటీఆర్

సాధించిన తెలంగాణను సగర్వంగా తలెత్తుకునేలా చేసిన కేసీఆర్‌పై దుర్భాషలాడుతూ చరిత్ర నుంచి ఆయన పేరును చెరిపేయాలనుకోవడం మూర్ఖత్వం.. తెలంగాణ ఉన్నంత కాలం కేసీఆర్ పేరు పదిలంగా ఉంటది.. ఆ పేరును ఎవరూ చెరిపేయలేరని గుర్తుపెట్టుకో ఛీప్ మినిస్టర్.. -కేటీఆర్

హైదరాబాద్, నవంబర్ 9 (నమస్తే తెలంగాణ): ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నియోజకవర్గంలోని నారాయణపేట-కొడంగల్ లిఫ్ట్ పనులను మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి చెందిన రాఘవ కన్‌స్ట్రక్షన్స్, మేఘా ఇంజినీరింగ్ సంస్థలకు కట్టబెట్టడంపై బీఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి బరితెగించి అవినీతికి పాల్పడుతున్నారని మండిపడ్డారు. పొంగులేటికి చెందిన రాఘవ కంపెనీకి, మేఘా సంస్థకు ఈ టెండర్లు దక్కేలా చేయడమంటేనే 'నీకిది-నాకది' అని క్రోనీ క్యాపిటలిజానికి పాల్పడుతూ అధికారాన్ని దుర్వినియోగం చేయడమేనని అన్నారు. ఎల్‌అండ్‌టీ, ఎన్‌సీసీ లాంటి పెద్ద కంపెనీలకు టెండర్లు దక్కకుండా కావాలనే కుట్ర చేశారని ధ్వజమెత్తారు. ఎల్‌అండ్‌టీ, ఎన్‌సీసీ లాంటి సంస్థలను టెక్నికల్ రీజన్స్ పేరు చెప్పి డిస్‌క్వాలిఫై చేస్తున్న క్రమంలో ప్రజలు ఏమనుకుంటారోననే సోయి తప్పి సిగ్గులేకుండా ప్రవర్తించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మేఘా, రాఘవ సంస్థలకు ఈ ప్రాజెక్ట్‌ను కట్టబెట్టేందుకు రేవంత్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి చేస్తున్న ప్రయత్నాలను ప్రజలు గమనిస్తున్నారని హెచ్చరించారు. ఆ రెండు సంస్థలు కేక్‌ను పంచుకున్నట్టు 3.9 శాతం, 3.95 శాతం పంచుకునే విధంగా బిడ్‌లు వేయడంలో మతలబు ఏంటని ప్రశ్నించారు. ఇంత బరితెగించి అవినీతికి పాల్పడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్తారని హెచ్చరించారు.

బ్లాక్‌లిస్ట్‌లో పెట్టాల్సిన కంపెనీపై ప్రేమ

సుంకిశాలలో ప్రమాదం కారణంగా ప్రభుత్వానికి రూ. 80 కోట్లు నష్టం వాటిల్లేలా చేసిన మేఘా కంపెనీకి పనులు ఎందుకు కట్టబెట్టారో చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఈ ప్రమాదానికి కారణమైన మేఘా సంస్థను బ్లాక్‌లిస్ట్‌లో పెట్టాలని హైదరాబాద్ మెట్రో వాటర్ బోర్డు రిపోర్ట్ ఇచ్చినప్పటికీ మేఘా కంపెనీపై సీఎం రేవంత్‌రెడ్డికి అంత ప్రేమ ఎందుకని కేటీఆర్ ప్రశ్నించారు. ఒకప్పుడు ఈస్ట్ ఇండియా, ఆంధ్రా కంపెనీ అంటూ ఏ మేఘా కంపెనీపై రేవంత్‌రెడ్డి ఆరోపణలు చేశారో, ఇప్పుడు అదే కంపెనీకి సిగ్గులేకుండా ప్రాజెక్ట్ పనులను ఎందుకు అప్పగించారో చెప్పాలని డిమాండ్ చేశారు. బ్లాక్‌లిస్ట్‌లో పెట్టాల్సిన కంపెనీకి రేవంత్‌రెడ్డి తన డ్రీమ్ ప్రాజెక్ట్‌ను బహుమానంగా ఇవ్వడం వెనుక భారీ అవినీతి కుంభకోణం దాగి ఉందని కేటీఆర్ ఆరోపించారు.

అవినీతిపాలనపై పోరు ఆగదు

ఆరు గ్యారెంటీలు, 420 హామీల అమలు, రైతులకు రైతు భరోసా ఇచ్చేందుకు పైసలు లేవనే రేవంత్ ఇంత ఖర్చుతో ఎవరి జేబులు నింపే ప్రయత్నం చేస్తున్నారో చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. రేవంత్‌రెడ్డి చేతగాని పాలనలో ఓ వైపు ప్రజలు బాధపడుతుంటే, మరోవైపు ఆయన మాత్రం ప్రజాధనాన్ని లూటీ చేసే పనిలో నిమగ్నమై ఉన్నారని విమర్శించారు. మొత్తం రూ. 4,350 కోట్ల ప్రాజెక్ట్‌ను మేఘా, రాఘవ సంస్థలకు అప్పగించి వారి ద్వారా వేల కోట్ల రాపాయలను కాంగ్రెస్ ప్రభుత్వం కొల్లగొట్టనుందని ఆరోపించారు. ప్రజలు కాంగ్రెస్‌కు అధికారం అప్పగిస్తే వారు మాత్రం తమ పార్టీ ఖజానా నింపుకునేందుకు రాష్ర్టాన్ని ఏటీఎంగా వాడుకుంటున్నారని పేర్కొన్నారు. మేఘా, రాఘవ కన్‌స్ట్రక్షన్స్ అవినీతి బాగోతాన్ని వదిలిపెట్టే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు. రేవంత్‌రెడ్డి అవినీతి పాలనపై పోరాటం చేస్తూనే ఉంటామని కేటీఆర్ స్పష్టం చేశారు.

చరిత్రను చెరపలేవ్ రేవంత్..

తెలంగాణ ఉన్నన్ని రోజులు కేసీఆర్ పేరు పదిలం: కేటీఆర్

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన సీఎం రేవంత్‌రెడ్డిపై బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా ఫైర్ అయ్యారు. 'నువ్వు చెప్పులేసుకుని రాజకీయాల్లో చిన్న పోరనిలా తిరుగుతున్నప్పుడే... కేసీఆర్ తెలంగాణ ప్రజల కోసం పదవిని తృణప్రాయంగా వదిలేశారు.. నువ్వు పార్టీ టిక్కెట్ కోసం లాబీయింగ్‌లో బిజీగా ఉన్నప్పుడే.. కేసీఆర్ స్వరాష్ట్రం కావాలని స్వప్నించాడు. నువ్వు తెలంగాణ ఉద్యమ గొంతుకలను అణచివేయడానికి తుపాకీ ఎక్కుపెట్టినప్పుడే.. కేసీఆర్ తన ప్రాణాలను రాష్ట్ర సాధన కోసం పణంగా పెట్టాడు' అంటూ శనివారం ఎక్స్ వేదికగా ఘాటుగా స్పందించారు. 'ఉద్యమం కోసం ప్రాణాలు పణంగా పెట్టిన కేసీఆర్ ఎక్కడ.. ఉద్యమంపైనే తుపాకీ ఎక్కుపెట్టిన నువ్వెక్కడ?' అంటూ నిలదీశారు. తెలంగాణ రాష్ర్టాన్ని అస్థిర పరిచేందుకు రేవంత్‌రెడ్డి డబ్బుల సంచులు మోశారని, కేసీఆర్ మాత్రం తెలంగాణను దేశంలోనే చరిత్ర సృష్టించేలా తయారు చేసేందుకు తన మేధస్సుకు పదునుపెట్టారని పేర్కొన్నారు. సాధించిన తెలంగాణను సగర్వంగా తలెత్తుకునేలా చేసిన కేసీఆర్ ఈ రాష్ర్టానికి గర్వకారణమని వెల్లడించారు. రేవంత్‌రెడ్డి లాంటి జోకర్.. కేసీఆర్ మీద అసత్య ప్రచారాలు చేస్తూ దుర్భాషలాడి చరిత్ర నుంచి ఆయన పేరును చెరిపేయాలనుకోవడం మూర్ఖత్వమని ఎద్దేవా చేశారు. 'తెలంగాణ ఉన్నంత కాలం కేసీఆర్ పేరు పదిలంగా ఉంటది.. ఆ పేరును ఎవరూ చెరిపేయలేరని గుర్తుపెట్టుకో ఛీప్ మినిస్టర్' అంటూ కేటీఆర్ సెటైర్లు వేశారు.

సీఎం స్థాయిని దిగజార్చకు రేవంత్!

- కేసీఆర్‌పై నోటికొచ్చినట్టు మాట్లాడొద్దు: మాజీ ఎంపీ బడుగుల
- రేవంత్‌ది బజారు భాష : మల్లేశ్ .. బ్లాక్ మెయిలర్ రేవంత్ : బొల్లం

హైదరాబాద్, నవంబర్ 9 (నమస్తే తెలంగాణ): కేసీఆర్‌పై రేవంత్‌రెడ్డి నోటికొచ్చినట్టు మాట్లాడి ముఖ్యమంత్రి స్థాయిని దిగజార్చవద్దని రాజ్యసభ మాజీ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్ హితవు పలికారు. రేవంత్‌రెడ్డికి సీఎం హోదా తెలియ డం లేదని, అందుకే అడ్డగోలుగా మాటలు తూలుతున్నారని మండిపడ్డారు. నల్లగొండ జిల్లాలో ఫ్లోరైడ్ మహమ్మారిని పెంచి పోషించిందే కాంగ్రెస్ అని, కేసీఆర్ మిషన్‌భగీరథ ద్వారా ఫ్లోరైడ్‌రహిత జిల్లాగా మార్చారని వివరించారు. తెలంగాణభవన్‌లో శనివారం బీఆర్‌ఎస్ నేత క్యామ మల్లేశ్, మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్, పార్టీ నేతలు కిశోర్‌గౌడ్, శ్రీధర్‌తో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. పుట్టిన రోజున దీవెనలను పొందాల్సింది పోయి అడ్డగోలుగా మాట్లాడటంపై తెలంగాణ భగ్గుమంటున్నదని పేర్కొన్నా రు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధు ఎగ్గొట్టడంపై రైతులు ఆగ్రహంతో ఉన్నారని బీఆర్‌ఎస్ నేత క్యామ మల్లేశ్ చెప్పారు. అహంకారంతో వ్యక్తిగత దూషణలకు దిగితే ప్రజలు కర్రుకాల్చి వాతపెడతారని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ హెచ్చరించారు.

కళ్యాణమస్తు

..మీ జీవిత భాగస్వామి ఎంపికలో ఆత్మీయ బంధువు

శ్రీ సౌభాగ్య మ్యారేజ్ బ్యూరో

రెడ్డి వధూవరులకు ప్రత్యేకంగా చూడబడును మరియు అన్ని కులముల పెండ్లి సంబంధములకు సంప్రదించండి:
16 Year's Experience
Dr. Smt. Konala Bhagyalakshmi Reddy, Astrologer,
Ex:Telangana Marriage Bureau Association.
H.O.: షాప్ నెం.48, HMDA కాంప్లెక్స్, తార్నాక, హైదరాబాద్
B.O.: Opposite Sai Baba Temple, Dilsukhnagar,
Whatsapp: 9866044439

వధువు కావలెను	వరుడు కావలెను
★రెడ్డి:27 Yrs, 6'2", M.S, USA Green Card, 160K P/A, 70 Cr. ప్రాపర్టీ వరుడికి తగిన వధువు కావలెను. 9248064777	★ రెడ్డి:27 Yrs, 5'6", MS, USA, SWE, 100K P/A గల వధువుకు USA వరుడు కావలెను. 9248064777
★కమ్మ:27 Yrs, 5'8", B.Tech., SWE, USA, 95 K P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 7207930999	★కమ్మ:29 Yrs, 5'5", MBBS, MD, Doctor వధువుకు తగిన Doctor వరుడు కావలెను. 7207930999
★కాపు:31 Yrs, 5'10", MS, SWE, USA, 1.75 Lakhs P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 9010051444	★కాపు:26 Yrs, 5'4", MBBS MD, Doctor వధువుకు తగిన MD చేసిన Doctor వరుడు కావలెను. 9010051444
★మున్నూరుకాపు:29 Yrs, 5'8", M.Tech, (IIT), SWE, 20 Lakhs P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 9701960229	★మున్నూరుకాపు:27 Yrs, 5'3", CA, Accounts Officer, 6 Lakhs P/A గల వధువుకు తగిన వరుడు కావలెను. 9701960229
★ముదిరాజ్:33 Yrs, 5'10", M.Tech SWE, 30 Lakhs P/A వరుడికి తగిన వధువు కావలెను. 9246960888	★ముదిరాజ్:28 Yrs, 5'1", B.Tech, SWE, 9 Lakhs P/A గల వధువుకు తగిన వరుడు కావలెను. 9246960888
★గౌడ్స్: 29 Yrs, 5'10", M.Tech, SWE, 14 Lakhs P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 9030315599	★గౌడ్స్:32 Yrs, 5 Ft, MBA, HR, 18 Lakhs P/A గల వధువుకు తగిన వరుడు కావలెను. 9030315599
★మాల: 29 Yrs, 5'8", B.Tech, SWE, 14 Lakhs P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 7207930999	★మాల:31 Yrs, 5'6", M.Tech, Ph.D. వధువుకు USA, CANADA, INDIA వరుడు కావలెను. 7207930999
★మాదిగ: 31 Yrs, 5'11", B.Tech, SWE, 12 Lakhs P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 9030315599	★మాదిగ:32 Yrs, 5'3", MS, Australia, 50 K P/A గల వధువుకు INDIA, Australia వరుడు కావలెను. 9010051444
★CASTE NO BAR:29 Yrs, 5'8", MS, Australia, 70 K P/A తగిన వధువు కావలెను. 9246960888	★CASTE NO BAR:30 Yrs, 5'4", B.Tech, SWE, 18 Lakhs P/A గల వధువుకు తగిన వరుడు కావలెను. 9701960229
★II MATCH-KAMMA:42 Yrs, 5'8", B.Tech, MBA, 23 Lakhs P/A తగిన వధువు కావలెను. 9248064777	★II MATCH-కమ్మ: 35 Yrs, 5'7", B.Tech., SWE, 75,000/- P/M గల వధువుకి USA, INIDA వరుడు కావలెను. 9246960888

వేదికలు

★ఫ్రీ: అన్ని కులముల/మొదటి/రెండవ/లేటు...వధువు/వరుల వివాహ సంబంధములకై మీ ఫొటో, బయోడేటా, మా వాట్సాప్ నెంబరు (9291503949)కు పంపించగలరు. ''మా సేవ'' మ్యారేజ్ బ్యూరో (Since 1998) Ph: 9291503949

★ఫ్రీ రిజిస్ట్రేషన్: కాపు, మున్నూరుకాపు వధూ వరులకు స్వయంవరం, 15 డిసెంబర్ 2024. వేదిక: కమలానగర్ వెల్ఫేర్ ఆఫీస్. ECIL, HYD-062, Time: 10 AM to 4 PM. Ph: 9704656103, (9533608887-WhatsApp)

4 లైన్ల ప్రకటనకు 500/- (+GST అదనం) ప్రతి అదనపు లైనుకు 125/-

98480 77857

సీఎం వ్యాఖ్యలపై గులాబీ నేతల ఆగ్రహం

బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ ఆసిఫాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న ఎమ్మెల్యే కోవ లక్ష్మి, బీఆర్‌ఎస్ శ్రేణులు

హనుమకొండ జిల్లా వరంగల్ పశ్చిమ నియోజక వర్గ పరిధిలో నిరసన చేపట్టి సీఎం దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

- రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు
- సీఎం రేవంత్, మంత్రుల దిష్టిబొమ్మల దహనాలు
- పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదులు
- క్షమాపణ చెప్పాలని డిమాండ్

నమస్తే తెలంగాణ నెట్‌వర్క్, నవంబర్ 9: సీఎం రేవంత్ అనుచిత వ్యాఖ్యలపై బీఆర్‌ఎస్ శ్రేణులు భగ్గుమన్నాయి. మూసీకి అడ్డొస్తే బుల్డోజర్లతో తొక్కిస్తామంటూ మాట్లాడిన తీరుపై రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్‌ఎస్ నాయకులు ఆందోళనలు చేపట్టారు. బీఆర్‌ఎస్ అధినేత, తెలంగాణ తొలి సీఎం కేసీఆర్‌పై హింసాత్మక, బెదిరింపు ధోరణిలో వ్యాఖ్యలు చేసిన సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిలపై పలు పోలీసు స్టేషన్లలో ఫిర్యాదు చేశారు. జిల్లా కేంద్రాల్లో సీఎం, మంత్రుల దిష్టిబొమ్మను దహనం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి కోమటిరెడ్డిపై చర్యలు తీసుకోవాలని మాజీ ఎంపీ బాల్క సుమన్, బీఆర్‌ఎస్ నేత దాసోజు శ్రవణ్ బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. రాజ్యాంగబద్ధ పదవిలో ఉండి సోయి లేకుండా చేసిన వ్యాఖ్యలను చూసి సభ్య సమాజం తలదించుకుంటున్నదని మండిపడ్డారు. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని డీసీపీ కార్యాలయంలో ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి ఫిర్యాదు చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ కేసీఆర్‌పై అడ్డగోలుగా మాట్లాడిన కోమటిరెడ్డిని మంత్రి వర్గం నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. మూసీ పనులను అడ్డుకునే ప్రజలనే చంపేస్తారా? తొక్కేస్తారా? నరికేస్తారా? ఇదేనా ప్రజాపాలన? ప్రజలను చంపి రాష్ట్ర పాలన చేస్తారా?' అని ప్రశ్నించారు. ఖమ్మం జిల్లాలోని టూటౌన్ సీఐ బాలకృష్ణకి బీఆర్‌ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ ప్రతిష్ఠను భంగపరిచేలా వ్యాఖ్యలు చేసిన రేవంత్‌రెడ్డిపై చట్టప్రకారం కేసు నమోదు చేసి తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రాజన్నసిరిసిల్ల జిల్లాలో బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య ఎస్పీకి ఫిర్యాదు చేశారు. అధికారంలో ఉన్న వారు ఇలాంటి భాష మాట్లాడటంతో తెలంగాణలో శాంతి, సుస్థిరతకు తీవ్ర ముప్పు వాటిల్లుతుందని తెలిపారు. కేసీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని కాగజ్‌నగర్ పట్టణ పోలీస్‌స్టేషన్‌లో బీఆర్‌ఎస్ నాయకులు ఫిర్యాదు చేశారు. వనపర్తి జిల్లా కేంద్రంలో అదనపు ఎస్పీ రామదాస్ తేజావత్‌కు బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్, జడ్చర్లలో పలువురు నాయకులు సీఐ ఆదిరెడ్డికి, జోగుళాంబ గద్వాల జిల్లా అయిజ పీఎస్‌లో బీఆర్‌ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ కుర్వ పల్లయ్య ఫిర్యాదు చేశారు.

నిరసన జ్వాలలు..

బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి కోమటిరెడ్డిల దిష్టిబొమ్మల దహనానికి ఓయూ ఆర్ట్స్ కాలేజీలో బీఆర్‌ఎస్వీ నేతలు యత్నించారు. మంచిర్యాల పట్టణంలోని ఐబీ చౌరస్తాలో మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు ఆధ్వర్యంలో రాస్తారోకో చేపట్టారు కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే కోవలక్ష్మి ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ నాయకులు బైక్‌ర్యాలీ నిర్వహించి, సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం సుబేదారి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సూర్యాపేట జిల్లాకేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద శనివారం సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు.

పోలీసులపై గిరిజనుల తిరుగుబాటు

- సివిల్ పంచాయితీకి వెళ్లిన ఎస్సై, సిబ్బంది నిర్బంధం
- భూ ఆక్రమణదారులకు కొమ్ముకాస్తున్నారని ఆగ్రహం
- శంషాబాద్ మదనపల్లిలో గిరిజన భూముల వివాదం

ఒకవర్గానికి కొమ్ముకాస్తున్న ఎస్సై భాస్కర్‌తో సహ పలువురిని నిర్బంధించి, గేట్ బయట పోలీసుల తీరుకు వ్యతిరేకంగా ఆందోళన చేస్తున్న గిరిజనులు

శంషాబాద్ రూరల్, నవంబర్ 9: అసైన్డ్‌భూములను ఆక్రమిస్తున్న అధికార పార్టీకి చెందిన ఓ నాయకుడికి వత్తాసు పలికేందుకు వచ్చిన స్థానిక పోలీసులపై గిరిజనులు తిరగబడి నిర్బంధించారు. ఈ ఘటన శంషాబాద్ మండలం మదనపల్లిలో తీవ్ర సంచలనం సృష్టించింది.

అసైన్డ్ భూమిలో వివాదం

హైదరాబాద్ శివారులోని శంషాబాద్ మండలం మదనపల్లి గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నంబరు 50/1 నుంచి 50/5, 50/15లలో దాదాపు 25 ఎకరాల అసైన్డ్‌పట్టా భూమి ఉంది. మూడు తరాల పూర్వం నుంచి ఆ గ్రామానికి చెందిన పలు గిరిజన కుటుంబాలు సాగుచేసుకుంటూ జీవనం సాగిస్తున్నాయి. వారి అవసరాల నిమిత్తం కొంత భూమిని నగరానికి చెందిన ఎక్బాల్‌సింగ్ అనే వ్యక్తికి విక్రయించారు. కొనుగోలు చేసిన వ్యక్తి గిరిజనులకు చెల్లించాల్సిన నగదు పూర్తిగా చెల్లించకపోవడంతో అతను భూమిని తన ఆధీనంలోకి తీసుకోలేదు. విక్రయించిన భూమిలో నుంచి రోడ్డు పోగా మిగిలిన 8 ఎకరాల 20 గుంటల భూమి ఖాళీగా ఉంది. ఆ భూమిని కాంగ్రెస్ పార్టీ నాయకుడు మోహన్‌నాయక్ తనదంటూ తప్పుడు పత్రాలను సృష్టించి, గిరిజనులకు భయాందోళనలకు గురిచేస్తున్నాడు. ఆ భూమి చుట్టూ రేకులతో ప్రహరీ వేసి లోపల నిర్మాణాలకు శ్రీకారం చుట్టాడు. ఆ భూమి తమ పూర్వీకుల నుంచి తామే సాగుచేసుకుంటున్నామని స్థానిక గిరిజన కుటుంబాలకు చెందిన కే నర్సింగ్, దేవిజ, రాంచందర్‌తో పాటు కొంతమంది కుటుంబసభ్యులు పలుమార్లు శంషాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయినా పోలీసులు పట్టించుకోలేదు. దీంతో గిరిజన కుటుంబాలు కోర్టును ఆశ్రయించి వివాదస్పద భూమిలోకి పోలీసులు, ఇతరులు వెళ్లడానికి వీల్లేదని స్పష్టమైన ఆర్డర్‌ను తీసుకొచ్చారు.

పోలీసుల నిర్బంధం

మోహన్‌నాయక్ చేపడుతున్న నిర్మాణాలను అడ్డుకునేందుకు గిరిజనులు శనివారం వెళ్లగా, విషయం తెలుసుకున్న శంషాబాద్ ఎస్సై భాస్కర్, తన సిబ్బందితో వచ్చి బెదిరించే ప్రయత్నం చేశారు. అప్పటికే ఆగ్రహంతో ఉన్న గిరిజనులు పోలీసులను నిర్బంధించారు. తాము ఫిర్యాదు చేస్తే సివిల్ తగాదా అంటూ బుకాయించి ఇప్పుడు ఇక్కడకు ఎలా వచ్చారని ప్రశ్నించారు. అనంతరం శంషాబాద్ రూరల్ ఇన్‌స్పెక్టర్ నరేందర్‌రెడ్డి తహసీల్దార్ రవీందర్‌దత్‌తో కలిసి అక్కడకు చేరుకుని నిర్బంధంలో ఉన్న ఎస్సై భాస్కర్‌ను విడిపించారు. వివాదస్పద భూములపై రెవెన్యూ అధికారుల విచారణ అనంతరం వివరణ ఇస్తామని వెళ్లిపోయారు. తహసీల్దార్ రవీందర్‌దత్ మాట్లాడుతూ మదనపల్లి సర్వే నంబర్ 50లో దాదాపు 500లకుపైగా ఎకరాల భూమిని గిరిజనులకు వ్యవసాయం చేసుకోవడానికి ప్రభుత్వం అసైన్డ్ చేసిందని చెప్పారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందని చెప్పారు.

మరిన్ని వార్తలు ntnews.comలో చూడగలరు

International Advanced Research Centre for Powder Metallurgy & New Materials (ARCI)
(An autonomous R & D Centre of Department of Science and Technology, Govt. of India)
RCI-New Airport Road, Balapur Post, HYDERABAD – 500 005, Telangana

Advt. No. ARCI/HRD/Fellowships/1/2024

Walk-in Interviews for Research Associates/Senior/Junior Research Fellows & Project Staff Positions

ARCI is looking to engage talented candidates, having a consistently good academic record, with a strong zeal and motivation to pursue innovative research, to contribute in time-bound sponsored/in-house projects in various emerging areas related to advanced materials. The following are the details of Research Fellowships and Project Staff positions:

Details of Fellowship & Project Staff Positions	Essential Qualifications & Experience
1. Research Associate - I Age : 35 years; No. of Posts = 03 Emoluments: Rs. 58,000/- + HRA	Ph.D. or M.E./M.Tech. with 3 years of research, teaching & design and Development experience, with atleast one research paper in SCI Journal.
2. Junior Research Fellow Age : 28 years; No. of Posts = 20 Emoluments: Rs. 37,000/- + HRA	1. Candidates should possess valid **GATE/NET score** card or should have qualified National level examinations conducted by Central Government Departments/ Agencies/Institutions **AND shall have** 2. 1st class in M.Sc. (Physics/Chemistry/Materials Science) OR B.E./B.Tech./M.E./ M.Tech. (in Metallurgy/Metallurgical & Materials/Chemical/Mechanical Engg.).
3. Senior Research Fellow Age : 32 years ; No. of Posts = 02 Emoluments: Rs. 42,000/- + HRA	1. Shall have Qualifications as prescribed above for Junior Research Fellow **plus** 2. Two (2) years research experience.
4 Project Associate - I Age : 35 years; No. of Posts = 06 Emoluments: Rs. 31,000/-+ HRA (for GATE/NET);Rs. 25,000/-+ HRA (for Non-GATE/NET)	M.Sc. (Physics/Chemistry/Materials Science) OR B.E./B.Tech. (Metallurgy/ Metallurgical and Materials/Chemical/Mechanical/Electrical/EEE/ECE/Energy/ Nanotechnology).
5. Project Technical Assistant Age : 50 years ; No. of Posts = 05 Emoluments: Rs. 20,000/- + HRA	B.Sc. in Physics/Materials Science Or 3 years Diploma in Metallurgical/Chemical Mechanical/Electrical/ECE/Automobile Engineering.

For Completer Advertisement with details log on to https://www.arci.res.in/careers.html

Last Date for submission of online application: 24th November, 2024.